# TET 2017 - Final key

## Paper-II - Telugu Medium - Set-I (S.S)-61 26.02.2018 Morning Sesssion

| Q.Nos | CDP | Q.Nos | Telugu | Q.Nos | English | Q.Nos | Social | Q.Nos | Social |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 4 | 31 | 1 | 61 | 2 | 91 | 2 | 121 | 3 |
| 2 | 4 | 32 | 4 | 62 | 4 | 92 | 1 | 122 | 4 |
| 3 | 2 | 33 | 3 | 63 | 1 | 93 | 2 | 123 | 2 |
| 4 | 1 | 34 | 2 | 64 | 4 | 94 | 4 | 124 | 2 |
| 5 | 2 or 3 | 35 | 2 | 65 | 2 | 95 | 3 | 125 | 1 |
| 6 | 2 | 36 | 3 | 66 | 4 | 96 | 3 | 126 | 2 |
| 7 | 4 | 37 | 2 | 67 | 4 | 97 | 4 | 127 | 3 |
| 8 | 2 | 38 | 1 | 68 | 2 | 98 | 1 | 128 | 4 |
| 9 | 2 | 39 | 4 | 69 | 3 | 99 | 2 | 129 | 2 |
| 10 | 1 | 40 | 3 | 70 | 4 | 100 | 3 | 130 | 4 |
| 11 | 4 | 41 | 1 | 71 | 4 | 101 | 2 | 131 | 2 |
| 12 | 1 | 42 | 2 | 72 | 2 | 102 | 2 | 132 | 3 |
| 13 | 2 | 43 | 1 | 73 | 2 | 103 | 2 | 133 | 3 |
| 14 | 4 | 44 | 3 | 74 | 3 | 104 | 4 | 134 | 1 |
| 15 | 2 | 45 | 1 | 75 | 1 | 105 | 4 | 135 | 1 |
| 16 | 1 | 46 | 3 | 76 | 3 | 106 | 3 | 136 | 1 |
| 17 | 2 | 47 | 4 | 77 | 3 | 107 | 2 | 137 | 1 |
| 18 | 1 | 48 | 3 | 78 | 1 | 108 | 3 | 138 | 3 |
| 19 | 2 | 49 | 1 | 79 | 3 | 109 | 1 | 139 | 2 |
| 20 | 2 | 50 | 2 | 80 | 2 | 110 | 3 | 140 | 3 |
| 21 | 3 | 51 | 1 | 81 | 2 | 111 | 3 | 141 | 1 |
| 22 | 2 | 52 | 3 | 82 | 2 | 112 | 3 | 142 | 2 |
| 23 | 3 | 53 | 2 | 83 | 3 | 113 | 3 | 143 | 3 |
| 24 | 1 | 54 | 2 | 84 | 4 | 114 | 3 | 144 | 3 |
| 25 | 2 | 55 | 2 | 85 | 3 | 115 | 3 | 145 | 2 |
| 26 | 1 | 56 | 4 | 86 | 4 | 116 | 2 | 146 | 1 |
| 27 | 4 | 57 | 3 | 87 | 4 | 117 | Add Score | 147 | 3 |
| 28 | 4 | 58 | 1 | 88 | 1 | 118 | 2 | 148 | 2 |
| 29 | 2 | 59 | 2 | 89 | 2 | 119 | 2 | 149 | 3 |
| 30 | 1 | 60 | 4 | 90 | 2 | 120 | 3 | 150 | 1 |

**Day – 5 (Session – 1) (SET – i)**

**PAPER – II (SET – 8) CDP**

1. Children invent new things with the help of previous knowledge is called
   1. Responding
   2. Receiving
   3. Naturalization
   4. Knowledge construction

   పిల్లలు పూర్వజ్ఞానాన్ని వినియోగించుకొని నూతన విషయాలను ఆవిష్కరించుకోవడం అనేది

   1. ప్రతిస్పందించడం
   2. గ్రహించడం
   3. స్వాభావీకరణం
   4. జ్ఞాననిర్మాణం

2. The necessary factors for a child to ride a bicycle are
   1. Environment and Heredity
   2. Development and Maturation
   3. Environment and Learning
   4. Learning and Maturation

   ఒక పిల్లవాడు సైకిల్ తొక్కడానికి అవసరమైన కారకాలు

   1. పరిసరాలు మరియు అనువంశికత
   2. వికాసం మరియు పరిపక్వత
   3. పరిసరాలు మరియు అభ్యసనం
   4. అభ్యసనం మరియు పరిపక్వత

3. Personal factor that affect child's learning

   1. Personality of the teacher
   2. Lack of self concept
   3. School Environment
   4. Teaching ability of the teacher

   పిల్లవాడి అభ్యసనాన్ని ప్రభావితం చేసే వ్యక్తిగత కారకం

   1. ఉపాధ్యాయుని మూర్తిమత్వం
   2. ఆత్మవిశ్వాసం లేకపోవడం
   3. పాఠశాల పరిసరం
   4. ఉపాధ్యాయుని బోధనా సామర్థ్యం

4. While dividing the subjects for groups, experimenter choosed two persons of same level of intelligence and allotted one person to the control group and another to the experimental group – This type of selection is called

   1. Equal pair method
   2. Equal group method
   3. Random group method
   4. Rotation group method

   ప్రయోక్త ప్రయోజ్యులను సమూహాలకు ఎంపిక చేసేటప్పుడు ఒకేస్థాయి ప్రజ్ఞ కలిగిన ఇద్దరు వ్యక్తులను తీసుకుని ఒకరిని నియంత్రిత సమూహానికి మరొకరిని ప్రయోగ సమూహానికి కేటాయించే పద్ధతి

   1. సమజోడీ పద్ధతి
   2. సమ సమూహ పద్ధతి
   3. యాదృచ్ఛిక సమూహ పద్ధతి
   4. పరిభ్రమణ సమూహ పద్ధతి

5. In operant conditioning pressing the button by the rat is said to be

1. Natural stimulus
2. Conditioned response
3. Unnatural response
4. Conditioned stimulus

కార్యసాధక నిబంధనంలో ఎలుక మీటనొక్కడం అనేది

1. సహజ ఉద్దీపన
2. నిబంధిత ప్రతిస్పందన
3. అసహజ ప్రతిస్పందన
4. నిబంధిత ఉద్దీపన

6. The cognitive stage which contains pre-conceptual and intuitive phases is

1. Sensory - Motor stage
2. Pre - Operational stage
3. Formal - Operational stage
4. Concrete - Operational stage

పూర్వభావనాత్మక, అంతర్బుద్ధి దశలను కలిగిన సంజ్ఞానాత్మక దశ

1. ఇంద్రియ చాలకదశ
2. పూర్వ ప్రచాలక దశ
3. అమూర్త ప్రచాలక దశ
4. మూర్త ప్రచాలక దశ

7. A student could not be able to do the first three problems of his Mathematics home work. He can do rest of the problems, but he didn’t attempt them. The law of learning which explains the reason for this is

1. Law of readiness
2. Law of exercise
3. Law of reinforcement
4. Law of effect

ఒక విద్యార్థి గణితంనకు సంబంధించిన ఇంటిపనిలో మొదట మూడు లెక్కలను చేయలేకపోయాడు. తర్వాత ఉన్నవి తను చేయగలిగినవే అయినా చేయలేదు. - దీనికి గల కారణాన్ని వివరించే అభ్యసన నియమం

1. సంసిద్ధతా నియమం
2. అభ్యాస నియమం
3. పునర్బలన నియమం
4. ఫలిత నియమం

8. The moral stage of a girl who says that “If you give your toy to me, then I will allow you to play with me”

1. Obedience and punishment orientation
2. Naive hedonistic and instrumental orientation
3. Good boy morality
4. Authority and social order maintaining morality

“నీ బొమ్మ నాకిస్తే నిన్ను కూడా నా ఆటలో చేర్చుకుంటాను” అనే అమ్మాయి నైతిక దశ

1. విధేయత, శిక్ష ఓరియంటేషన్
2. సహజ సంతోష అనుసరణ సాధనోపయోగ ఓరియంటేషన్
3. మంచి బాలుని నీతి
4. అధికారం, సాంఘికక్రమ నిర్వహణ నీతి

9. The basic level objective in cognitive domain is

1. Understanding
2. Knowledge
3. Analysis
4. Evaluation

జ్ఞానాత్మక రంగంలోని ప్రాథమిక స్థాయి లక్ష్యం

1. అవగాహన
2. జ్ఞానం
3. విశ్లేషణ
4. మూల్యాంకనం

10. This was not stated by Erickson with regard to Psycho Social Critical situation

1. Autonomy Vs Stagnation
2. Initiative Vs Guilt
3. Integrity Vs Despair
4. Trust Vs Mistrust

ఎరిక్‌సన్ పేర్కొనిన మనో సాంఘిక క్లిష్ట పరిస్థితికి సంబంధించనిది

1. స్వయంప్రతిపత్తి Vs స్తబ్దత
2. చొరవ Vs అపరాధం
3. సమగ్రత Vs నిరాశ
4. నమ్మకం Vs అపనమ్మకం

11. The intelligence which is not related to Gardner's multiple intelligence.

1. Mathematical Logical intelligence
2. Visual Spacial intelligence
3. Naturalistic intelligence
4. Mechanical intelligence

గార్డనర్ బహుళ ప్రజ్ఞలకు సంబంధించని ప్రజ్ఞ

1. గణిత తార్కిక ప్రజ్ఞ
2. దృశ్య ప్రాదేశిక ప్రజ్ఞ
3. ప్రకృతి సంబంధిత ప్రజ్ఞ
4. యాంత్రిక ప్రజ్ఞ

12. According to Gill Guard the children who like to learn their lessons through reading, writing and drawing pictures is called

1. Visual learners
2. Auditory learners
3. Bodily Kinaesthetic learners
4. Verbal learners

గిల్‌గార్డ్ ప్రకారం పాఠ్యాంశాలను చదవడం, రాయడం, చిత్రాలు గీయడం ద్వారా అభ్యసించడానికి ఇష్టపడే పిల్లలు

1. దృశ్య అభ్యాసకులు
2. శ్రవణ అభ్యాసకులు
3. శారీరక స్పర్శాత్మక అభ్యాసకులు
4. శాబ్దిక అభ్యాసకులు

13. “The present position of a person indicates his future” is that persons

1. Interest
2. Aptitude
3. Attitude
4. Achievement

“తన భవిష్యత్తును సూచించే వ్యక్తి ప్రస్తుత స్థితి” ఆ వ్యక్తి యొక్క

1. అభిరుచి
2. సహజ సామర్థ్యం
3. వైఖరి
4. సాధన

14. Find out the odd one from the following

1. Amnesia
2. Inhibition
3. Fuge
4. Recognition

కింది వానిలో విభిన్నమైన దానిని గుర్తించండి

1. అమ్నీషియా
2. అవరోధం
3. ఫ్యూగ్
4. గుర్తింపు

15. Seetha doesn’t like sweets but her friend offered Jamoon and Halwa on her birthday and insisted to take one. The conflict state of Seetha is

1. Approach – Approach
2. Avoidance - Avoidance
3. Approach - Avoidance
4. Dual Approach - Avoidance

సీతకు స్వీట్స్ అంటే ఇష్టంలేదు కానీ ఆమె స్నేహితురాలు తన పుట్టినరోజు సందర్భంగా జామూన్, హల్వా ఇచ్చి ఏదో ఒకటి తీసుకోమని బలవంతం చేసింది. - ఇక్కడ సీత సంఘర్షణ స్థితి

1. ఉపగమ - ఉపగమ
2. పరిహార - పరిహార
3. ఉపగమ - పరిహార
4. ద్వి ఉపగమ - పరిహార

16. Scientist who specified about Engrams

1. Ebbinghaus
2. Stout
3. Ryburn
4. Kohler

స్మృతి చిహ్నాల గురించి పేర్కొన్న శాస్త్రవేత్త

1. ఎబ్బింగ్‌హాస్
2. స్టౌట్
3. రైబర్న్
4. కోహ్లార్

17. Advocating failures as successes, thinking all that is happening is for my good only is

    1. Displacement
    2. Rationalization
    3. Projection
    4. Compensation

    జరిగినవన్నీ తన మంచికేనని అపజయాలను సమర్థించుకోవడం అనేది

    1. విస్థాపనం
    2. హేతువాదవితరణ
    3. ప్రక్షేపణం
    4. పరిహారం

18. The learning theory that stresses on the use of problem solving method and project method in the process of learning

    1. Insightful learning
    2. Learning by observation
    3. Trial and Error learning
    4. Classical conditioning

    అభ్యసన ప్రక్రియలో సమస్యాపద్ధతిని, ప్రాజెక్టు పద్ధతిని ఉపయోగించాలనే అభ్యసన సిద్ధాంతం

    1. అంతర్‌దృష్టి అభ్యసనం
    2. పరిశీలనాభ్యసనం
    3. యత్నదోష అభ్యసనం
    4. శాస్త్రీయ నిబంధనం

19. Thinking, Reasoning, Retention capacities and intelligence of a person depends on the structure and functioning of this part of human brain

1. Hypothalamus
2. Cerebral Cortex
3. Diencephalon
4. Cerebellum

వ్యక్తి ఆలోచనాశక్తి, వివేచనాశక్తి, ధారణ సామర్థ్యం, తెలివితేటలు మానవ మెదడులోని ఈ భాగం యొక్క నిర్మాణం, పనితీరుపై ఆధారపడి ఉంటాయి.

1. హైపోథాలమస్
2. మస్తిష్కవల్కలం
3. ద్వారగోర్థం
4. అనుమస్తిష్కం

20. Developmental principle in the following

1. Development is not predictable
2. Growth and development are not uniform in all stages
3. Development proceeds from specific to general direction
4. Development is narrow

కింది వానిలో వికాససూత్రం

1. వికాసాన్ని ప్రాగుక్తీకరించలేము
2. పెరుగుదల, వికాసం అన్ని దశలలో ఒకే విధంగా సాగవు
3. వికాసం నిర్దిష్ట దశ నుండి సాధారణ దిశగా సాగుతుంది
4. వికాసం సంకుచితమైనది

21. The person who is habituated to drive a car with right hand steering is driving a car with left hand steering – The type of transfer of learning here is

1. Zero Transfer
2. Bilateral Transfer
3. Negative Transfer
4. Positive Transfer

కుడివైపు స్టీరింగ్ ఉన్న కారు నడపడానికి అలవాటుపడిన వ్యక్తి ఎడమవైపు స్టీరింగ్ ఉన్న కారు నడిపేటప్పుడు జరిగే అభ్యసన బదలాయింపు రకం

1. శూన్య బదలాయింపు
2. ద్వి పార్శ్వ బదలాయింపు
3. ప్రతికూల బదలాయింపు
4. అనుకూల బదలాయింపు

22. Appropriate stage to learn Motor skills

1. Boyhood
2. Early childhood
3. Late childhood
4. Early Adolescence

చలనాత్మక నైపుణ్యాలు నేర్చుకోవడానికి అనువైన దశ

1. శైశవదశ
2. పూర్వ బాల్యదశ
3. ఉత్తర బాల్యదశ
4. పూర్వ కౌమారదశ

23. The teaching for Mentally Retarded aims at

1. giving moral support
2. giving academic support
3. Individual, Social and professional empowerment
4. Medical and Health empowerment

బుద్ధి మాంద్యులకు బోధించే విద్య దీనికి ఉద్దేశింపబడింది.

1. నైతిక స్థైర్యం ఇవ్వటం కొరకు
2. విద్యావిషయక స్థైర్యం ఇవ్వటం కొరకు
3. వ్యక్తిగత, సాంఘిక, వృత్తిపర స్వావలంబనకు
4. వైద్య, ఆరోగ్య స్వావలంబనకు

24. Learning by insight supports

1. Holistic learning method
2. Part by part learning method
3. Piece by piece learning method
4. Observational learning method

అంతర్‌దృష్టి అభ్యసనం దీనిని సమర్థిస్తుంది.

1. ఏక మొత్తం అభ్యసన పద్ధతి
2. భాగాల వారీ అభ్యసన పద్ధతి
3. ముక్కలు, ముక్కలుగా అభ్యసించే పద్ధతి
4. పరిశీలన అభ్యసన పద్ధతి

25. One of the following is a proposed guiding principle of NCF-2005

1. Knowledge should not be linked to out of school life
2. Keeping away from byhearting and rote memory during learning
3. Syllabus should be within the scope of textbooks
4. Examinations are to be strengthened and delinked from the classroom

కింది వానిలో NCF-2005 ప్రతిపాదిత మార్గదర్శక సూత్రం

1. పాఠశాల బయటి జీవితంతో జ్ఞానాన్ని అనుసంధానం చేయరాదు
2. కంఠస్థం, బట్టీపట్టడం నుండి అభ్యసనాన్ని దూరం చేయాలి
3. పాఠ్యప్రణాళిక, పాఠ్యపుస్తకాల పరిధిలో ఉండాలి
4. పరీక్షల్ని పటిష్టపరచి తరగతిగది నుంచి వేరుచేయాలి

26. Free Education, Right of children, admission in school, transfer certificate etc. items are mentioned in this chapter and sections of RTE Act - 2009

1. Sections 4 and 5 of chapter 2
2. Sections 1 to 3 of chapter 1
3. Section 29 and 30 of chapter 5
4. Sections 35 to 38 of chapter 7

RTE చట్టం 2009 లో ఉచిత విద్య, బాలల హక్కు, బడిలో ప్రవేశం, బదిలీ ధ్రువీకరణపత్రం మొదలగు అంశాల గురించి ప్రస్తావించిన అధ్యాయం మరియు సెక్షన్లు

1. అధ్యాయం 2 లోని 4, 5 సెక్షన్లు
2. అధ్యాయం 1 లోని 1 నుండి 3 సెక్షన్లు
3. అధ్యాయం 5 లోని 29 మరియు 30 సెక్షన్లు
4. అధ్యాయం 7 లోని 35 నుండి 38 సెక్షన్లు

27. The overall purpose of evaluation in terms of child is

1. to assess the performance of the child
2. to conduct examinations without scope for copying
3. to identify teacher deficiencies in the subject
4. to assess the expected behavioural changes of the child

పిల్లవానిపరంగా మూల్యాంకనం యొక్క పూర్తి ప్రయోజనం

1. పిల్లవాని నిష్పాదనను మదింపు చేయడానికి
2. పరీక్షలను చూసి రాయడానికి అవకాశం లేకుండా నిర్వహించటానికి
3. సబ్జెక్టులో ఉపాధ్యాయుని లోటుపాట్లను గుర్తించడానికి
4. పిల్లవాని ప్రవర్తనా మార్పులు ఆశించిన మేరకు జరిగింది లేనిది మదింపు చేయటానికి

28. The process that helps the individual to understand himself and his world is called

1. Counselling
2. Cooperation
3. Rapport
4. Guidance

వ్యక్తి తనని తాను, తన ప్రపంచాన్ని అర్థంచేసికోవడానికి తోడ్పడే చర్యయే

1. మంత్రణం
2. సహకారం
3. సామరస్య పూరితం
4. మార్గదర్శకత్వం

29. The stage where learning becomes stagnant without any progress is

1. Initial spurt
2. Plateau stage
3. Stage of fluctuation
4. Second spurt

అభ్యసనం స్తంభించి ఎటువంటి పురోగమనం లేకుండా నిలిచిపోయేదశ

1. ప్రారంభ స్ఫూర్తి
2. పీఠభూమి దశ
3. చాంచల్య దశ
4. రెండవ స్ఫూర్తి

30. One of the following is a self learning process based on Operant conditioning

1. Programmed learning
2. Audio – visual learning
3. Latent learning
4. Observational learning

కింది వానిలో ఒకటి కార్యసాధక నిబంధనపై ఆధారపడిన స్వీయాభ్యసన ప్రక్రియ

1. కార్యక్రమయుత అభ్యసనం
2. దృశ్య - శ్రవణ అభ్యసనం
3. నిగూఢ అభ్యసనం
4. పరిశీలనా అభ్యసనం

# తెలుగు - పేపర్ - 2 - సెట్ - 8 (కంటెంట్) (24 మార్కులు)

కింది పద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులను గుర్తించండి

పరనారీ సోదరుడై
పరధనముల కాసపడక, పరులకు హితుడై
పరులుఁ దనుఁ బొగడ నెగడకఁ
బరు లలిగిన నలుగనతడు, పరముడు సుమతీ!

31. పై పద్యంలో చెప్పిన లక్షణాలు
   1. ఉత్తములవి
   2. మధ్యములవి
   3. అధములని
   4. నీచులవి

32. పై పద్యం ప్రకారం ఆశపడకూడనిది.
   1. పరుల పొగడ్త
   2. పరుల అలుక
   3. పరుల సోదరులను
   4. పరుల సంపద

కింది పేరా చదివి ప్రశ్నలకు జవాబులను గుర్తించండి.

నారదుడు విశ్వానరునికి సాముద్రికాన్ని వివరించడం, ‘అభిజిత్తునందు మధ్యాహ్నవేళ బ్రాలేయకరుడు సప్తమరాశితో’ కూడిన ముహూర్తంలో శివుడు అంతర్గేహ ప్రవేశం చెయ్యడం, శ్రీనాథుని జ్యోతిశ్శాస్త్ర విజ్ఞానానికి నిదర్శనాలు.

33. సాముద్రిక శాస్త్రాన్ని బోధించిన గురువు

1. శివుడు
2. అభిజిత్తు
3. నారదుడు
4. విశ్వానరుడు

34. ప్రాలేయకరుడు అనగా

1. సూర్యుడు
2. చంద్రుడు
3. గురుడు
4. శని

35. విరాటపర్వంలో నాటకీయత ప్రదర్శించిన కవి

1. నన్నయ
2. తిక్కన
3. ఎఱ్ఱన
4. ఉషశ్రీ

36. గరుత్మంతుని తండ్రిపేరు

1. దక్షప్రజాపతి
2. సూర్యుడు
3. కశ్యపప్రజాపతి
4. అనూరుడు

37. 'కనని తల్లివిగా నిన్ను గారవింతు'... అని తెల్పిన పద్యాలు గల ఇతివృత్తం

1. శాస్త్రీయ పరిశీలన
2. స్త్రీల పట్ల గౌరవం
3. ప్రకృతి వర్ణన
4. శ్రమ పట్ల గౌరవం

38. తెలుగులో వెలసిన దృష్టాంత శతకం

1. భాస్కర శతకం
2. వేమన శతకం
3. సుమతీ శతకం
4. భక్త చింతామణి శతకం

39. లయకు ప్రాధాన్యం ఇస్తూ మాత్రా ఛందస్సులోసాగే సాహితీ ప్రక్రియ

1. పద్యం
2. వచనం
3. బుఱ్ఱకథ
4. గీతం

40. ‘ఎత్తండి! ఎత్తరేం? స్వాతంత్ర్యపు జెండా!’ అని జెండా పాటలు పాడుతూ వేడుక జరుపుకొనే రోజు

1. మహిళా దినోత్సవం
2. మాతృభాషా దినోత్సవం
3. స్వాతంత్ర్య దినోత్సవం
4. యువజన దినోత్సవం

41. ‘ఆశ్రయం పొందడం’ అనే అర్థంలో ఉపయోగించే జాతీయం

1. తలదాచుకోవడం
2. తలలు కాపెక్కడం
3. తలరాత
4. తల బొప్పి కట్టడం

42. తమ పిల్లలపై కంటే మనుమలపైన అమ్మమ్మలు, నానమ్మలు ఎక్కువ ప్రేమను చూపించే సందర్భంలో ఉపయోగించే సామెత

1. తలలు బోడులైన తలపులు బోడులా
2. అసలు కంటే వడ్డీ ముద్దు
3. ఉట్టికెగర లేనమ్మ స్వర్గానికెగిరినట్లు
4. తాదూర సందులేదు మెడకో డోలన్నట్లు

43. చేతిలో అనువుగా ఒదిగి ఒక విషయానికి సంబంధించిన వివరణను ఇచ్చే కాగితం

1. కరపత్రం
2. చరవాణి
3. లేఖ
4. పత్రిక

44. ‘స్వస్తి’ అనగా అర్థం

1. మాట
2. మంత్రము
3. మంగళము
4. అమంగళము

45. ‘ముఖము’ - నానార్థాలు

1. మొగము, ఆరంభము
2. వదనము, ఆననము
3. ఆరంభము, ప్రారంభము
4. పాదము, చరణము

46. ‘నవ్వు’ - పర్యాయపదాలు

1. ఏడ్పు, బాధ
2. కితకితలు, చక్కిలిగిలి
3. హాసము, స్మితము
4. హాని, హననము

47. ‘సోదరి’ - అను పదానికి వ్యుత్పత్తి

1. ముందు పుట్టినది
2. ముందు వెనుకల పుట్టినది
3. వెనుక పుట్టినది
4. తోడబుట్టినది

48. 'అమ్మ' - ప్రకృతి

1. మాత
2. తల్లి
3. అంబ
4. జనని

49. 'కడుపు నిండా పాలు, తేనెలను నింపుకొంది' - ఈ వాక్యం

1. సంయుక్త వాక్యం
2. సంశ్లిష్ట వాక్యం
3. సామర్థ్యార్థక వాక్యం
4. విధ్యర్థక వాక్యం

50. 'పురాభిముఖుడు' - అను పదంలోని సంధికార్యము

1. గుణసంధి
2. సవర్ణదీర్ఘసంధి
3. అత్వసంధి
4. జశ్త్వసంధి

51. 'ఇంత మంచి సాంఘిక, రాజకీయ వారసత్వం మనుకుందని పొంగిపోయాం' - ఈ వాక్యంలోని విశేషణం

1. మంచి
2. వారసత్వం
3. రాజకీయం
4. సాంఘికం

52. ‘పంచప్రాణాలు’ - అను సమాసపదానికి విగ్రహవాక్యం

1. పంచత్వంగల ప్రాణాలు
2. ప్రాణాలు అనెడి పంచకం
3. పంచసంఖ్యగల ప్రాణాలు
4. పంచ అను పేరుగల ప్రాణాలు

53. ఇంద్రగణాలు, సూర్యగణాలతో ఏర్పడే పద్యం

1. కందపద్యం
2. సీసపద్యం
3. చంపకమాల
4. ఉత్పలమాల

54. ఉపమేయాన్ని ఉపమానంగా ఊహిస్తే అది ....

1. ఉపమాలంకారం
2. ఉత్ప్రేక్షాలంకారం
3. రూపకాలంకారం
4. అర్థాంతరన్యాసాలంకారం

55. ఉద్దేశ్యాలు, గమ్యాల నుంచి ఆవిర్భవించి తరగతి బోధనకు మార్గదర్శకత్వం నెరపి, ఆయా పాఠ్యాంశాల ద్వారా విద్యార్థుల్లో ఆశిస్తున్న ప్రవర్తనా మార్పుల్ని సూచించేవి

1. స్పష్టీకరణలు
2. లక్ష్యాలు
3. ధ్యేయాలు
4. సూక్ష్మరూపాలు

56. మన దేశంలో సాంప్రదాయికంగా వస్తున్న ప్రాచీన బోధనా పద్ధతి

1. పదపద్ధతి
2. కథాపద్ధతి
3. వాక్యపద్ధతి
4. అక్షరపద్ధతి

57. విద్యార్థుల దృష్టిని పాఠ్యాంశం వైపు మళ్ళించి వారి ప్రస్తుత బోధనాంశం గురించి ఆసక్తి, అభిరుచిని, ప్రేరణను కలిగించేది

1. మూల్యాంకనం
2. ప్రదర్శన
3. ఉన్ముఖీకరణం
4. ఇంటిపని

58. పద్యంలోని పదాలను విడదీసి ప్రతీ పదానికి అర్థంచెబుతూ, వివరణ ఇస్తూ పదస్వరూప స్వభావాలను విడమర్చి చెప్పే పద్య బోధన పద్ధతి

1. ఖండ పద్ధతి
2. పూర్ణ పద్ధతి
3. చర్చా పద్ధతి
4. ప్రశ్నోత్తర పద్ధతి

59. విద్యార్థులకు ప్రత్యక్షానుభూతులను కలిగించేవి

1. ఉదాహరణలు
2. బోధనోపకరణాలు
3. పరీక్షలు
4. బోధనోద్దేశాలు

60. ఒక పాఠం పూర్తికాగానే నిర్ణయించుకున్న లక్ష్యాలు నెరవేరినదీ లేనిదీ తెలుసుకొనే మూల్యాంకనం

1. సంగ్రహణాత్మక మూల్యాంకనం
2. అంతరీక్షణ మూల్యాంకనం
3. సమగ్ర మూల్యాంకనం
4. నిర్మాణాత్మక మూల్యాంకనం

# English - Paper- II – Extra Set - 1

61. Read the following sentences carefully

a. where I decided to spend the night

b. At the entrance I put a large stone to protect myself from the serpents

c. I found a small cave

d. but the noise of their hissing outside made my sleep impossible

The correct sequence of the sentences is;

1. b c d a
2. c a b d
3. d b a c
4. a c b d

62. The body of the letter is also called

1. The subscription
2. The superscription
3. The salutation
4. The message or the communication

63. Choose the verb that takes 'to' after it

1. belong
2. depend
3. think
4. believe

64. Choose the compound prepositional phrase which means 'together with'

1. earlier than something
2. through the agency of
3. because of
4. along with

65. The wrong sentence among the following

1. He told me that he had a horror of dogs.
2. He explained me that he fell into a pit.
3. He was keen on talking about his illness.
4. I think it was the dog that frightened him.

66. You have really caught Tenali Raman out, sir.

The underlined phrasal verb 'caught out' means:

1. caught Tenali Raman by hand
2. sent Tenali Raman out
3. sent for Tenali Raman
4. showed that Tenali Raman did not know much

67. Choose the action verb among the following.

1. have
2. is
3. may
4. call

68. I can lift this table.

In the above sentence the word 'can' is replaced with;

1. may
2. will be able to
3. was able
4. could be able

69. 'If you work hard, you will get an A grade'.

The simple sentence for the above complex sentence is

1. You must work hard or you will not get an A grade.
2. Unless you work hard, you will not get an A grade.
3. You must work hard to get an A grade.
4. You must either work hard or you will not get an A grade.

70. Choose the sentence in the active voice.

1. I was born in Hyderabad.
2. My purse has been stolen.
3. He will be arrested.
4. I have brought you all these things.

71. The boys stood up when the teacher entered the room.

The subordinating conjunction in the above sentence is;

1. stood
2. entered
3. up
4. when

72. Choose the adverb that refers to a time.

1. slowly
2. early
3. here
4. very

73. Choose the complex sentence among the following.

1. She pinned them neatly on the soft board
2. They all liked her as she was fair to everyone
3. No one answered but looked expectantly
4. Different regions fight about its origin

74. 'Nobody has answered it correctly'. Choose the correct question tag for the statement

1. hasn't she ?
2. hasn't he ?
3. have they ?
4. haven't they ?

75. The man is fishing. He is my friend.

Choose the relative clause that has the same meaning as the above sentences.

1. The man who is my friend is fishing.
2. The man is fishing but he is my friend.
3. The man which is my friend is fishing.
4. The man is fishing and he is my friend.

76. Aditya was ……….. first to read the book

Choose the correct article that fits the context.

1. a
2. an
3. the
4. no article is needed

77. Pick up the correct sentence which is in indirect narration

1. The teacher said I would not come the next day.
2. The teacher asked I will not come the next day.
3. The teacher told me that he would not come the next day.
4. The teacher exclaimed that he would not come tomorrow.

78. The doctor left the case to providence.

In this sentence 'providence' is;

1. a noun
2. a verb
3. an adjective
4. a conjunction

79. This poem was written in 1998.

This sentence is in;

1. Present perfect tense
2. Simple present tense
3. Simple past tense
4. Active voice

80. Choose the adjective that indicates 'opinion'.

1. young
2. bright
3. black
4. electric

81. Choose the adverb that indicates past time.

1. slowly
2. ago
3. tomorrow
4. early

[82- 84] Read the passage given below and choose the correct answers to the questions that follow.

India is striving to give everyone an opportunity and raise the standard of living for all. A democracy is one where people have the right to live their own way and develop themselves in their own way under the guidance of their chosen representatives. If our political democracy is to succeed, it is essential that it be buttressed by steps towards economic equality or what has been referred to as the 'socialistic pattern of society' poverty and unemployment hold the biggest threat to the successful working of our democratic system.

82. In a democracy:

1. standard of living is low
2. Government serves the people
3. commodities are freely brought and sold
4. people do not have political freedom

83. According to the passage we may conclude that

1. The socialist party dominates
2. Democratic principles are not observed
3. The rich and the poor are treated as equal
4. Unemployment is not the greatest problem

84. The word 'buttressed' means

1. guided
2. led
3. declared
4. supported

85. English language uses stress.

1. only at the word level
2. only at the sentence level
3. both at the word level and the sentence level
4. only at the phrase level

86. What is figurative language often associated with?

1. prose
2. composition
3. grammar
4. poetry

87. The first basic element for clarity in our speech is:

1. voice
2. sentence structure
3. pitch
4. pronunciation

88. The textbook method is called:

1. West's method
2. Translation method
3. Grammar method
4. Audio-lingual method

89. While articulating /k/ and /g/

1. The alveolar ridge, the hard palate and the tongue are active
2. The soft palate (velum) and the back of the tongue are active
3. The alveolar ridge and the tongue are active
4. The alveolar ridge and the middle of the tongue are active

90. The domain that deals with the learners' ability to perform some activity or do practical work is;

1. Affective domain
2. Psycho-motor domain
3. Cognitive domain
4. All the above

91. Marco Polo a foreign traveller who visited Andhra Desa during the Kakatiya period belongs to this country

1. Portugal
2. Italy
3. Britain
4. Spain

కాకతీయుల కాలంలో ఆంధ్రదేశాన్ని దర్శించిన విదేశీయాత్రికుడు మార్కోపోలో ఈ దేశంవాడు

1. పోర్చుగల్
2. ఇటలీ
3. బ్రిటన్
4. స్పెయిన్

92. Hyderabad city was built by

1. Quli Qutubshah
2. Tanasha
3. Ibrahim Quli Qutubshah
4. Jamsheed Quli Qutubshah

హైదరాబాదు నగరాన్ని నిర్మించినవారు

1. కులీ కుతుబ్‌షా
2. తానాషా
3. ఇబ్రహిం కులీ కుతుబ్‌షా
4. జంషీద్ కులీ కుతుబ్‌షా

93. This incident is considered as conclusion of world war I and reason for World War II

1. Paris Treaty
2. Versailles Treaty
3. Formation of League of Nations
4. Russian Revolution

మొదటి ప్రపంచ యుద్ధానికి ముగింపు, రెండవ ప్రపంచ యుద్ధానికి కారణంగా పేర్కొనదగిన సంఘటన

1. పారిస్ సంధి
2. వెర్సైయిల్స్ సంధి
3. నానాజాతి సమితి ఏర్పాటు
4. రష్యా విప్లవం

94. The Russian leader responsible for rapid industrialisation and collectivisation of agriculture in USSR was

1. Lenin
2. Putin
3. Gorbchev
4. Stalin

USSR లో తొలిసారిగా వేగవంతమైన పారిశ్రామికీకరణ, ఉమ్మడి క్షేత్రాల ఏర్పాటుకు కారణమైన రష్యా నాయకుడు.

1. లెనిన్
2. పుతిన్
3. గోర్బచేవ్
4. స్టాలిన్

95. Nicolaus Copernicus postulated that,

1. the Earth is constant
2. the Earth is the center of the Universe
3. the Earth revolves around the Sun
4. the Sun revolves around the Earth

నికొలస్ కోపర్నికస్ ప్రతిపాదన ప్రకారం

1. భూమి నిశ్చలంగా ఉంది
2. విశ్వానికి కేంద్రం భూమి
3. భూమి సూర్యుని చుట్టూ తిరుగుతున్నది
4. సూర్యుడు భూమి చుట్టూ తిరుగుతున్నాడు

96. The theory that advocates “the production should be in public sector and the resources should be under the control of the society” is

1. Feminism
2. Buddhism
3. Socialism
4. Capitalism

“ఉత్పత్తి ప్రభుత్వ రంగంలో ఉండాలి. వనరులు సామాజిక నియంత్రణలో ఉండాలి’’ అనేది ఈ సిద్ధాంతం యొక్క భావన.

1. ఫెమినిజం
2. బుద్ధిజం
3. సామ్యవాదం
4. పెట్టుబడిదారీ విధానం

97. A) Freedom from hunger and malnutrition is one of the fundamental right

B) Resistance power is acquired through nutritious food

Choose the correct answer

1. only A is true
2. only B is true
3. Both are false
4. Both A and B are true

అ) ఆకలి, పోషకాహార లోపం నుంచి స్వేచ్ఛ అన్నది ప్రాథమిక హక్కులలో ఒకటి.

ఆ) మెరుగైన పోషకాహారం ఉంటే రోగనిరోధక శక్తి బాగా ఉంటుంది.

సరైన సమాధానాన్ని గుర్తించండి

1. 'అ' మాత్రమే సరైనది
2. 'ఆ' మాత్రమే సరైనది
3. రెండూ సరైనవికావు
4. అ, ఆ లు రెండూ సరైనవే

98. A true statement regarding 'directive principles' of State policy

1. They give guidance to Government
2. They are guaranteed by judiciary
3. They are related to states only
4. They are not incorporated in constitution

ఆదేశ సూత్రాలకు సంబంధించి సత్యమైన వాక్యము.

1. ఇవి ప్రభుత్వానికి మార్గదర్శకంగా వ్యవహరిస్తాయి.
2. న్యాయవ్యవస్థచే హామీ పొందినవై ఉండాలి
3. ఇవి రాష్ట్రాలకు సంబంధించినవి మాత్రమే
4. అవి రాజ్యాంగంలో పొందుపరచబడలేదు

99. The altitude of a place is measured based on

1. Latitudes
2. Sea level
3. Longitudes
4. Equator

ఒక ప్రదేశం ఎత్తును దీని ఆధారంగా లెక్కకడతారు.

1. అక్షాంశాలు
2. సముద్ర మట్టం
3. రేఖాంశాలు
4. భూమధ్యరేఖ

100. A false statement regarding evaporation is

1. Evaporation takes place from human bodies, trees and soil
2. Water gets evaporated quickly with the increase in temperature
3. Evaporation takes place more in winter.
4. Evaporation takes place more in daytime.

బాష్పీభవనానికి సంబంధించి అసత్య ప్రవచనము.

1. బాష్పీభవనం శరీరం నుండి, చెట్ల నుండి, నేల నుండి జరుగుతుంది.
2. ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ నీరు తొందరగా ఆవిరి అవుతుంది.
3. శీతాకాలంలో బాష్పీభవనం ఎక్కువగా జరుగుతుంది.
4. పగలు బాష్పీభవనం ఎక్కువగా జరుగుతుంది.

101. Most of the scripts in India were developed from this script

1. Prakrit
2. Brahmi script
3. Devanagari script
4. Sanskrit

భారతదేశంలో వాడబడుతున్న అనేక లిపులు ఈ లిపినుండే అభివృద్ధి అయ్యాయి.

1. ప్రాకృతం
2. బ్రాహ్మీలిపి
3. దేవనాగర లిపి
4. సంస్కృతము

102. The shiva lingam carved 2000 years ago can be seen at this place in Andhra Pradesh.

1. Draksharama in East Godavari
2. Gudimallam in Chittor district.
3. Jaggaiahpeta in Krishna district.
4. Bhattiprolu in Krishna district.

2000 సంవత్సరాల నాటి శివలింగాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రాంతాలలో చూడవచ్చు

1. తూర్పు గోదావరి జిల్లాలోని ద్రాక్షారామం
2. చిత్తూరు జిల్లాలోని గుడిమల్లం
3. కృష్ణాజిల్లాలోని జగ్గయ్యపేట
4. కృష్ణాజిల్లాలోని భట్టిప్రోలు

103. The capital of Shivaji swaraj is,

1. Pune fort
2. Raigarh fort
3. Kalyan fort
4. Toran fort

శివాజీ స్వరాజ్య రాజధాని

1. పూనే దుర్గం
2. రాయ్‌ఘర్ దుర్గం
3. కళ్యాణ్ దుర్గం
4. తోరణ దుర్గం

104. The saint who preferred to Vishishtadvaita bhakthi marga than Gnana marga was

1. Sankaracharya
2. Nimbarka
3. Madhavacharya
4. Ramanujacharya

జ్ఞాన మార్గానికన్నా, విశిష్టాద్వైత భక్తి మార్గానికి ప్రాధాన్యత ఇచ్చిన ఆచార్యుడు.

1. శంకరాచార్యుడు
2. నింబార్కుడు
3. మధ్వాచార్యుడు
4. రామానుజాచార్యుడు

105. Western Ghats are extended in this State

1. West Bengal
2. Telangana
3. Andhra Pradesh
4. Karnataka

పశ్చిమ కనుమలు వ్యాపించి ఉన్న రాష్ట్రం.

1. పశ్చిమ బెంగాల్
2. తెలంగాణ
3. ఆంధ్ర ప్రదేశ్
4. కర్ణాటక

106. The main reason for Ocean currents is

1. Gravitational forces of the Sun and the Moon
2. Gentle breeze on the surface of the Ocean
3. Difference in the Oceanic temperature and salinity
4. Differences in Ocean relief features

సముద్ర ప్రవాహాలకు ప్రధాన కారణం.

1. సూర్య చంద్రుల గురుత్వాకర్షణ బలాలు
2. సముద్ర ఉపరితలంపై వీచే సున్నితమైన గాలులు
3. సముద్ర జలపు ఉష్ణోగ్రత, లవణీయతల మధ్య వ్యత్యాసం
4. సముద్ర నిమ్నోన్నత స్వరూపంలో తేడాలు

107. The trees in the Mediterranean regions have thick barks and wax coated leaves, they help to

1. increase transpiration
2. reduce transpiration
3. transpiration will not be done
4. increase photosynthesis

మధ్యధరా ప్రాంతంలోని చెట్లకు మందపాటి బెరడు, మైనంపూత కలిగిన ఆకులు ఉంటాయి. దీనివలన వాటిలో

1. బాష్పోత్సేకం ఎక్కువగా ఉంటుంది.
2. బాష్పోత్సేకం తక్కువగా ఉంటుంది.
3. బాష్పోత్సేకం అసలు జరగదు
4. కిరణజన్య సంయోగక్రియ బాగా జరుగుతుంది.

108. The demand for jute, which also known as golden fibre has been increased recently because

1. Increased crop yielding
2. The tenure of the crop is less
3. it is eco friendly
4. profits will be more

బంగారు పీచుగా పిలవబడే జనుము పంట ఈ మధ్య కాలంలో మళ్లీ ప్రజాదరణ పొందడానికి కారణం.

1. పంట దిగుబడి ఎక్కువ కావడం.
2. పంటకాలం తక్కువ ఉండడం.
3. పర్యావరణ హితమైనది.
4. లాభాలు ఎక్కువగా ఉండడం.

109. The renewable resource from the following.

1. Solar Energy
2. Petroleum
3. Coal
4. Iron Ore

క్రింది వాటిలో పునరుద్ధరింపబడే వనరు

1. సౌరశక్తి
2. ముడిచమురు
3. బొగ్గు
4. ఇనుపఖనిజం

110. The first Telugu talkie movie “Bhaktha Prahlada” was produced by

1. Ardhesar Iranee
2. Satyajeet Ray
3. H.M.Reddy
4. Raghupati Venkaiah

మొదటి తెలుగు టాకీ చిత్రం ‘భక్త ప్రహ్లాద’ నిర్మాత

1. అర్దేషర్ ఇరానీ
2. సత్యజిత్ రే
3. హెచ్.యమ్.రెడ్డి
4. రఘుపతి వెంకయ్య

111. The Greek ambassador in Chandra Gupta’s Court was

1. Ho-wang-hu
2. Marco Polo
3. Megastanese
4. Domingo Paes

చంద్రగుప్తుని ఆస్థానంలో గ్రీకురాయబారి

1. హుయాంగ్ హు
2. మార్కోపోలో
3. మెగస్తనీస్
4. డొమింగో పేయిజ్

112. A false statement regarding plateau region

1. It has low rainfall
2. Hill ranges and hillocks interspersed with flat areas between them.
3. Not suits for human habitation and cultivation.
4. They are rocky with thin layers of soil

పీఠభూమి ప్రాంతానికి సంబంధించి సరికాని స్టేట్‌మెంట్.

1. వర్షపాతం చాలా తక్కువ.
2. చిన్న చిన్న కొండల, గుట్టల మధ్య సమతల ప్రదేశాలు ఉంటాయి.
3. జనం నివసించడానికీ, వ్యవసాయానికీ ఏ మాత్రం అనుకూలం కాదు.
4. రాళ్లతో కూడిన నేల పొర ఉంటుంది.

113. The total income received by all persons, households in a country during a year is called as

1. Per capita income
2. Personal income
3. National income
4. Disposable income

ఒక సంవత్సర కాలంలో దేశంలోని వ్యక్తులకు, కుటుంబాలకు సంబంధించిన మొత్తం ఆదాయంగా పిలువబడేది

1. తలసరి ఆదాయం
2. వ్యష్టి ఆదాయం
3. జాతీయ ఆదాయం
4. వ్యయార్హ ఆదాయం

114. Balanced Budget means

1. Total revenue is more than total expenditure
2. Total expenditure is more than total revenue
3. Total expenditure and total revenue are equal
4. Total revenue receipts are more than total revenue – expenditure

సంతులిత బడ్జెట్ అంటే

1. మొత్తం వ్యయాల కన్న మొత్తం రాబడి ఎక్కువ
2. మొత్తం రాబడి కన్నా మొత్తం వ్యయాలు ఎక్కువ
3. మొత్తం రాబడి, మొత్తం వ్యయాలు సమానం
4. మొత్తం రెవెన్యూ వ్యయాల కంటె మొత్తం రెవెన్యూ రాబడి ఎక్కువ.

115. A correct statement regarding Tundra vegetation

1. Hard wood trees like teak grow here
2. Softwood trees like pine grow here
3. Fruit bearing trees are not grown in this region
4. These are deciduous forests

టండ్రా వృక్షజాలానికి సంబంధించి సరైన ప్రవచనము

1. గట్టికలప నిచ్చే టేకువంటి చెట్లు పెరుగుతాయి.
2. మెత్తటి కలపనిచ్చే పైన్ వంటి చెట్లు పెరుగుతాయి.
3. పండ్లు కాయలనిచ్చే ఎటువంటి వృక్షాలూ పెరుగవు.
4. ఇవి ఆకురాల్చే అడవులు.

116. One of the following is not a sovereign body

1. Judiciary
2. Indian Army
3. Election Commission
4. Comptroller and Auditor General

ఈ క్రింది వాటిలో స్వతంత్ర సంస్థ కానిది.

1. న్యాయ శాఖ
2. భారతసైనిక వ్యవస్థ
3. ఎన్నికల సంఘం
4. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

117. A correct statement regarding Humanism

1. Humanism was started in Italy
2. It was influenced by ancient Greek literature
3. It criticized some of the beliefs of the Church
4. Many of the educated men who speak Greek migrated to America, Russia for protection

మానవతా వాదమునకు సంబంధించి సరైన ప్రవచనం

1. మానవతావాదం ఇటలీలో మొదలైనది.
2. ప్రాచీన గ్రీకు సాహిత్య ప్రభావం దీనిపై ఉన్నది.
3. క్రైస్తవ మతంలోని కొన్ని నమ్మకాలను విమర్శించింది.
4. విద్యావంతులైన గ్రీకు భాష మాట్లాడు ప్రజలు రక్షణ కొరకు అమెరికా, రష్యాలకు వలస వెళ్ళారు.

118. In England, the Republican Government was formed after the execution of this king but it continued for a short period only.

1. James - I
2. Charles - I
3. William Orange
4. Queen Elizabeth

~~ఈ~~ రాజుని ఉరి తీయడంతో ఇంగ్లండ్‌లో గణతంత్ర పాలన ప్రారంభమై కొంత కాలం పాటు మాత్రమే కొనసాగింది.

1. జేమ్స్- I
2. ఛార్లెస్- I
3. విలియం ఆరంజ్
4. ఎలిజబెత్ రాణి

119. To consider a Municipality as Municipal Corporation, the population should be

1. More than 1 lakh
2. More than 3 lakhs
3. More than 5 lakhs
4. More than 10 lakhs

ఒక మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్‌గా పరిగణింపబడాలంటే ఉండవలసిన జనాభా

1. లక్షపైన
2. 3 లక్షలపైన
3. 5 లక్షలపైన
4. 10 లక్షలపైన

120. Viharas means

1. Centres of Knowledge and entertainment
2. Renowned Shivalayas
3. The monasteries of Buddhist monks
4. Idols of Buddha

విహారాలు అంటే

1. విజ్ఞాన, వినోద కేంద్రాలు
2. పేరు పొందిన శివాలయాలు
3. బౌద్ధ సన్యాసుల నివాసాలు
4. బుద్ధుని ఆకృతులు

121. The paramount feature of Parliamentary government

1. Harmony between executive and legislature departments
2. Collective responsibility
3. Political homogeneity
4. Party discipline

పార్లమెంటరీ ప్రభుత్వపు సర్వశ్రేష్ట ముఖ్య లక్షణం

1. శాసన నిర్మాణ, కార్య నిర్వాహక శాఖల మధ్య సమన్వయం
2. సమిష్టి బాధ్యత
3. రాజకీయ సజాతీయత
4. పార్టీ క్రమశిక్షణ

122. 'The preamble of the Indian Constitution is the soul of Indian Constitution' – This was stated by,

1. Jawahar lal Nehru
2. Sardar Patel
3. Sarojini Naidu
4. Hidayathullah

భారత రాజ్యాంగ ప్రవేశికను భారత రాజ్యాంగ ఆత్మగా వర్ణించినవారు.

1. జవహర్‌లాల్ నెహ్రూ
2. సర్దార్ పటేల్
3. సరోజినీ నాయుడు
4. హిదయతుల్లా

123. Every year in this month the 'Road Safety Week' is observed throughout the country

1. November
2. January
3. March
4. August

ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా 'రహదారి భద్రతా వారోత్సవాలు' నిర్వహించబడు నెల

1. నవంబరు
2. జనవరి
3. మార్చి
4. ఆగస్ట్

124. An incorrect statement regarding Mediterranean climate

1. Rainfall occurs in winter
2. Rainfall occurs throughout the year
3. Drought condition prevails in summer
4. It is suitable for growing fruit bearing plants

మధ్యధరా శీతోష్ణస్థితికి సంబంధించి అసత్యమైన ప్రవచనం

1. చలికాలంలో వర్షాలు పడతాయి.
2. సంవత్సరమంతా వర్షాలు పడతాయి.
3. ఎండాకాలంలో వర్షాభావ పరిస్థితి ఉంటుంది.
4. పండ్ల తోటల పెంపకానికి అనుకూలమైనది.

125. An incorrect statement regarding millets is

1. They contain less nutrients
2. They are complete diet
3. Maize and Ragi are examples for millets
4. These are healthy

తృణధాన్యాల విషయంలో సరికానిది.

1. తక్కువ పోషకాలు కలిగిఉంటాయి
2. అది పరిపూర్ణమైన ఆహారం
3. జొన్న, రాగి తృణధాన్యాలకు ఉదాహరణ
4. ఇవి ఆరోగ్యకరమైనవి

126. The prime minister of India during emergency period was

1. Morarji Deshai
2. Indira Gandhi
3. P.V. Narasimha Rao
4. Rajeev Gandhi

అత్యవసర పరిస్థితి కాలంలో భారత ప్రధాని

1. మొరార్జీదేశాయ్
2. ఇందిరాగాంధీ
3. పి.వి.నరసింహారావు
4. రాజీవ్ గాంధీ

127. The first written constitution in the world is

1. Constitution of India
2. Constitution of England
3. American Constitution
4. Constitution of Japan

ప్రపంచంలో తొలి లిఖిత రాజ్యాంగం

1. భారత రాజ్యాంగం
2. ఇంగ్లాండ్ రాజ్యాంగం
3. అమెరికా రాజ్యాంగం
4. జపాన్ రాజ్యాంగం

128. The Latin word ‘Foedus’ means

1. Government
2. State
3. Country
4. Treaty

‘ఫోడస్’ అనే లాటిన్ పదానికి అర్థం.

1. ప్రభుత్వం
2. రాజ్యం
3. దేశం
4. ఒడంబడిక

129. Reserve Bank of India was established in the year

భారత రిజర్వ్ బ్యాంక్ స్థాపించబడిన సంవత్సరం

1. 1934
2. 1935
3. 1936
4. 1933

130. During inflation rise in prices is very slow, such inflation is called as

1. Walking inflation
2. Galloping inflation
3. Running inflation
4. Creeping inflation

ద్రవ్యోల్బణంలో ధరలు చాలా నెమ్మదిగా పెరగడాన్ని ఈవిధంగా పిలుస్తారు.

1. నడిచే ద్రవ్యోల్బణం
2. దుమికే ద్రవ్యోల్బణం
3. పరుగెత్తే ద్రవ్యోల్బణం
4. పాకే ద్రవ్యోల్బణం

131. An example for physical capital is

1. Expenditure on raw material
2. Purchase of buildings, machine, tools
3. Payment of salaries and wages
4. Expenditure on transport

భౌతిక పెట్టుబడికి ఉదాహరణ

1. ముడి పదార్థాలపై చేసే వ్యయం
2. భవనాలు, యంత్రాలు, పనిముట్ల కొనుగోలు
3. జీతభత్యాల చెల్లింపు
4. రవాణాకై చేసే వ్యయం

132. Identify the mismatch

1. Godavari – Sabari, Seeleru
2. Ganga – Ken, Sone
3. Brahmaputra – Betwa, Chambal
4. Sindhu – Chenab, Ravi

ఈక్రింది వానిలో సరికాని జతను గుర్తించు.

1. గోదావరి - శబరి, సీలేరు
2. గంగా - కెన్, సోన్
3. బ్రహ్మపుత్ర - బేత్వా, చంబల్
4. సింధూ - చీనాబ్, రావి

133. The first woman teacher in India.

1. Pandit Ramabai
2. Tarabai Shinde
3. Savitribai Phule
4. Sarojini Naidu

భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని

1. పండిత రమాబాయి
2. తారాబాయి షిండే
3. సావిత్రీబాయి ఫూలే
4. సరోజినీ నాయుడు

134. Gandhiji did not participate in this movement

1. Visalandhra movement
2. Champaran movement
3. Kaira protest
4. Ahmedabad textile workers agitation

గాంధీజీ పాల్గొనని ఉద్యమం

1. విశాలాంధ్ర ఉద్యమం
2. చంపారన్ ఆందోళన
3. ఖైరా నిరసనలు
4. అహ్మదాబాద్ నూలు మిల్లు కార్మికుల సమ్మె

135. 90° latitude is a

1. Point
2. Straight line
3. Semi circle
4. Circle

$90^0$ అక్షాంశము ఒక

1. బిందువు
2. సరళరేఖ
3. అర్ధవృత్తము
4. వృత్తము

136. The Civil right that cannot be cancelled is

1. Right to live
2. Right to freedom of speech
3. Right to freedom to form unions
4. Right to freedom to reside in any part of the country.

ఈ క్రింది వానిలో రద్దు చేయడానికి అవకాశం లేని పౌరహక్కు

1. జీవించే హక్కు
2. వాక్ స్వాతంత్రపు హక్కు
3. సంఘాలుగా ఏర్పడే హక్కు
4. దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు

137. This is not a part of Western coast

1. Circar coast
2. Canara coast
3. Malabar coast
4. Konkan coast

పడమటి తీరంలో భాగం కానిది.

1. సర్కార్ తీరం
2. కెనరా తీరం
3. మలబారు తీరం
4. కొంకణ్ తీరం

138. Tungabhadra river water is shared by

1. Andhra Pradesh – Tamil Nadu - Telangana
2. Andhra Pradesh – Telangana - Kerala
3. Andhra Pradesh – Karnataka - Telangana
4. Andhra Pradesh – Odissha – Telangana

తుంగభద్రానది నీటిని పంచుకునే రాష్ట్రాలు

1. ఆంధ్రప్రదేశ్ - తమిళనాడు - తెలంగాణ
2. ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - కేరళ
3. ఆంధ్రప్రదేశ్ - కర్ణాటక - తెలంగాణ
4. ఆంధ్రప్రదేశ్ - ఒడిశా - తెలంగాణ

139. A child got artistic feeling by learning and reading about poets, musicians and writers – This type of social value is.

1. Moral value
2. Aesthetic value
3. Literature value
4. Creative value

ఒక విద్యార్థి కవులు, సంగీత విద్వాంసులు, రచయితల గురించి వినటం, చదవటం ద్వారా కళాత్మక అనుభూతిని పొందిన, అది ఈరకమైన సాంఘిక విలువగా చెప్పవచ్చు.

1. నైతిక విలువ
2. సౌందర్యాత్మక విలువ
3. సాహిత్య విలువ
4. సృజనాత్మక విలువ

140. According to RTE Act-2009 section 29 (1) this organization is responsible for designing syllabus and evaluation procedures in our State.

1. Department of School Education
2. Sarva Siksha Abhiyan
3. State Council of Educational Research and Training
4. State Institute of Educational Technology

RTE చట్టం 2009 సెక్షన్ 29(1) ప్రకారం మనరాష్ట్రంలో పాఠ్యప్రణాళిక, మూల్యాంకన విధానాన్ని రూపొందించుటకు బాధ్యత వహించు సంస్థ

1. పాఠశాల విద్యాశాఖ
2. సర్వ శిక్షా అభియాన్
3. రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా సంస్థ
4. రాష్ట్ర విద్యా సాంకేతిక సంస్థ

141. This committee / commission has recommended that teaching social studies is a compulsory subject at school level.

1. Laxmana Swami Mudaliar Commission
2. Radha Krishnan Commission
3. Kothari Commission
4. Zakeer Hussain Committee

సాంఘికశాస్త్ర బోధనను పాఠశాల విద్యలో తప్పనిసరి చేయాలని సిఫార్సు చేసిన కమిటి / కమీషన్

1. లక్ష్మణస్వామి మొదలియార్ కమీషన్
2. రాధాకృష్ణన్ కమీషన్
3. కొఠారి కమీషన్
4. జాకీర్ హుస్సేన్ కమిటి

142. Students can be provided direct experience through;

1. Lecture method
2. Field trips
3. Simulation method
4. Discussion method

విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాలు ఇచ్చునది

1. ఉపన్యాస పద్ధతి
2. క్షేత్ర పర్యటన
3. సిమ్యులేషన్
4. చర్చా పద్ధతి

143. After reading an incident from a book a child is able to comment and express it on his own- This type of communicative skill is

1. Reading
2. Dramatization
3. Story telling
4. demonstration

పుస్తకంలో ఒక సంఘటనను గురించి చదివి వ్యాఖ్యానించడం, స్వంతంగా చెప్పడం ఈరకమైన భావవ్యక్తీకరణ నైపుణ్యం

1. పఠనం
2. నాటకీకరణ
3. కథనం
4. ప్రదర్శన

144. One of the following is not related to "construction of knowledge"

1. Engaged in learning
2. Explaining new concepts in his own words
3. Byheart and reproduce as it is
4. Collection of additional information related to learnt concepts

క్రింది వాటిలో ఒకటి జ్ఞాననిర్మాణానికి సంబంధించినది కాదు

1. అభ్యసనలో నిమగ్నం కావడం
2. కొత్త విషయాలను సొంత మాటలలో వివరించగలగడం
3. కంఠస్థం చేసి ఒక విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా చెప్పగలగడం
4. నేర్చుకున్న అంశాల సంబంధంగా మరింత సమాచారం సేకరించుట

145. Census data is regarded as this source of information in Social Studies Laboratory.

1. Secondary source
2. Primary source
3. Tertiary source
4. Not treated as source material

సాంఘికశాస్త్ర ప్రయోగశాలలో జనాభా లెక్కల సమాచారాన్ని ఈరకమైన వనరుగా పరిగణిస్తాము

1. ద్వితీయ వనరు
2. ప్రాథమిక వనరు
3. తృతీయ వనరు
4. వనరుగా పరిగణించ నవసరంలేదు

146. Portfolio is related to

1. preserve material prepared by the student during activities and demonstrations.
2. prepare documentation based on collected data
3. estimating the abilities of students
4. recording the incidents and situations faced by students

'పోర్టు ఫోలియో' ఇందుకు సంబంధించినది

1. కృత్యాలు, ప్రదర్శనలలో విద్యార్థులు తయారు చేసిన వాటిని భద్రపరచడం
2. సేకరించిన సమాచారం ఆధారంగా నివేదిక తయారుచేయటం
3. పిల్లల సామర్థ్యాలను అంచనావేయటం
4. విద్యార్థికి ఎదురైన సంఘటనలు, సన్నివేశాలు రికార్డు చేయటం

147. Marks allotted to project work in formative assessment

నిర్మాణాత్మక మూల్యాంకనంలో ప్రాజెక్టు పనులకు కేటాయించబడిన మార్కులు

1. 20
2. 15
3. 10
4. 12

148. The teacher in the inclusive classroom,

1. Conducts more number of examinations
2. Provides different types of learning experiences
3. Maintains discipline through punishment
4. Maintains silence in the classroom

సమ్మిళిత తరగతిగదిలో ఉపాధ్యాయుడు

1. ఎక్కువ పరీక్షలు నిర్వహించును
2. విభిన్న అభ్యసన అనుభవాలు కల్పించును
3. దండన ద్వారా క్రమశిక్షణ పాటించేలా చేయును
4. తరగతిని నిశ్శబ్దంగా ఉంచును

149. One of the following is not related to quality education.

1. Teachers with dedication and sound subject knowledge
2. Professional development of teachers
3. Maintenance of discipline among students through punishment.
4. Achieving class specific academic standards through learning.

కింది వాటిలో 'నాణ్యమైన విద్య' తో సంబంధం కలిగి లేనిది

1. అంకితభావం, విషయ పరిజ్ఞానం కలిగిన ఉపాధ్యాయులు
2. ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధి
3. దండన ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ పాటింపచేయును
4. అభ్యసనలో తరగతికి సంబంధించిన స్పష్టమైన విద్యాప్రమాణాల సాధన

150. Formative assessment is to know

1. the learning of students during teaching learning process.
2. the pupil's performance at the end of the lesson.
3. the learnt concepts by the students.
4. the marks scored by the students.

నిర్మాణాత్మక మదింపు ద్వారా దీనిని తెలుసుకోవచ్చు

1. బోధనాభ్యసన జరుగుచున్నపుడు విద్యార్థుల అభ్యసనాన్ని
2. పాఠ్యాంశం చివరన విద్యార్థుల నిష్పాదనను.
3. విద్యార్థులు నేర్చుకున్న అంశాలను
4. విద్యార్థులు పొందిన మార్కులను